

వివరాలు మెయిన్‌లో

## రైతులకు 16 గంటలూ నాణ్యమైన విద్యుత్


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 06 అక్టోబరు , 2026 | పేజీలు : 8


# ఆధునిక పద్ధతుల్లో సాగు

### వ్యవసాయంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

### ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




**ప్రజాపక్షం/నకిరేకల్:** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకుని ఆధునిక పద్ధతుల్లో సాగు చేపట్టాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. యాంత్రీకరణతో సమయం, శ్రమ ఆదా చేసుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.సోమవారం నకిరేకల్‌లోని కమల్ గార్డెన్‌లో నకిరేకల్ డివిజన్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఆత్మ చైర్మన్ కంచర్ల మహేందర్‌రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకుడు టి.విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉన్న శిక్షణా అవకాశాలను వినియోగించుకుని వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందుకు సాగాలని ఆయన కోరారు.రైతుల గత నైపుణ్యాలను గుర్తించి మరింతగామెరుగుపర్చుకునేందుకు ఉద్దేశించిన శిక్షణపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు.పంట అవసరాలకు అనుగుణంగా యూరియా,డీఏపీ తదితర ఎరువులను శాస్త్రీయ పద్ధతిలో వినియోగించడంపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి వి. వినోద్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అందిస్తున్న సాంకేతిక సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జాతీయ వ్యవసాయ,గ్రామీణాభివృద్ధి బ్యాంకు జిల్లా అభివృద్ధి అధికారి ఎం. వినయ్‌కుమార్ పశువైద్య సహాయ సంచాలకుడు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి,ఉద్యాన అధికారి ప్రవీణ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్‌లు నాగుల వంచ వెంకటేశ్వరరావు,ఏనుగు రఘుమారెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్,ఏఈ ముహమ్మద్ జానీ మియా నకిరేకల్ డివిజన్ వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పాలనలో పేదలకు పెద్దపీట:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం ఆర్‌ఎఫ్ భరోసాగా నిలుస్తోందని తెలిపారు.సోమవారం పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 191 మంది లబ్ధిదారులకు రూ.85.30 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.



## రైతులకు విరివిగా పంట రుణాలు

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రైతులకు విరివిగా పంట రుణాలు అందించాలని,రుణాల మంజూరులో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) అధికారులను ఆదేశించారు. సోమవారం నల్లగొండలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో పంట రుణాలు, బ్యాంకు కార్యకలాపాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి సాగు ప్రారంభమైనందున రైతులకు రుణాల విషయంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని,కొత్తగా వ్యవసాయం చేస్తున్న రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులందరికీ రుణం అందేలా చూడాలని సూచించారు.రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాల రుణాలు, ఎఫ్‌పీఓలకు రుణాలు, ఫుడ్ కోర్టులు, కొబ్బరి ఆధారిత యూనిట్లు, కోల్డ్ స్టోరేజీలు,వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందించి రైతులు, యువత స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించాలని అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు, సొసైటీ రుణాలు, వాహన రుణాలు, గృహ రుణాలను విరివిగా అందించి విస్తృత ప్రచారం చేయాలని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గృహ రుణాలు అందించాలని, రుణ దరఖాస్తుల పరిశీలన, మంజూరులో జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,డీసీసీబీ సీఈవో శంకర్ రావు,డీసీఓ మమత,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,లీడ్ బ్యాంక్ అధికారి శ్రామిక్, డీసీసీబీ జీఎం నర్మద,డీజీఎం లక్ష్మమ్మ తదితరులు హాజరయ్యారు.

## వంతెన నిర్మాణంలో జాప్యం..

# సర్వీస్ రోడ్డు గుంతలమయం

### ప్రమాదాల బారిన వాహనదారులు.. తరచూ ట్రాఫిక్ జామ్‌లు

### దుమ్ము కాలుష్యంతో స్థానికుల అవస్థలు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుండటంతో వాహనదారులు, ప్రయాణీకులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలుగు రాష్ట్రాల రాజధానులైన హైదరాబాద్, అమరావతి మధ్య చిట్యాల మీదుగా ప్రతి రోజు వేలాది వాహనాల రాకపోకలు సాగించే రహదారిలో వంతెన నిర్మాణ కారణంగా వాహనాలను ఇరువైపుల సర్వీస్ రోడ్ల గుండా మళ్ళిస్తున్నారు. సర్వీస్ రోడ్డు అధ్వాన్నంగా మారి పూర్తిగా గుంతలమయంగా తయారై ప్రమాదకరంగా మారింది. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, భారీ వాహనాలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదాలకు గురౌతున్నారు. పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలౌతున్నారు, కొన్ని సందర్భాలలో ప్రాణ నష్టం కూడా సంభవిస్తుంది. ఇటీవలే పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారి రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. శీఘ్రంగా గుంతలను పూడ్చివేసి వాహనదారులను ప్రమాదాల బారి నుండి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

**నిలిచిపోతున్న వందలాది వాహనాలు:**
వంతెన నిర్మాణం కారణంగా ఇరువైపుల తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా వారంతరాలు, పండుగలు, సెలవు రోజుల్లో వాహనాల రద్దీ మరింత పెరగడంతో వందలాది వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి. దీంతో ప్రయాణీకులు తమ విలువైన సమయాన్ని కోల్పోతున్నారు. అత్యవసర సేవల వాహనాలు, అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితులున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ రోడ్డుపై వాహనాల రాకపోకలతో భారీగా దుమ్ము లేస్తుండటంతో రహదారి వెంట ఉన్న దుకాణాదారులు, నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలకు ముఖ్యంగా శ్వాస కోశ వ్యాధులకు గురౌతున్నామని బాధితులు వాపోతున్నారు. దుకాణాల్లోకి దుమ్ము చేరడంతో వ్యాపారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**త్వరగా పనులు పూర్తి చేయాలి:** 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఎంతో కీలకమైన చిట్యాల పట్టణంలోని వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని పట్టణ ప్రజలు జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమకుమార్‌రెడ్డిలను కోరుతున్నారు. అప్పటివరకు సర్వీస్ రోడ్డుల్లో ఏర్పడ్డ గుంతలకు మరమ్మత్తులు చేయాలని, వాహనాల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలని,ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.







## 9వ తరగతి జవాబు పత్రాల బాహ్య మూల్యాంకనం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పాఠశాల విద్యాశాఖ అదేశాల మేరకు హుజూర్‌నగర్‌లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి సమ్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రీయ సోమవారం పకడ్బందిగా ప్రారంభమైంది. విద్యా ప్రమాణాలను పెంచడం, విద్యార్థుల సామర్థ్యాలను నిష్పాక్షికంగా అంచాన వేయడమే లక్ష్యంగా విద్యాశాఖ ఈ విద్యా సంవత్సరం నుండి తొలిసారిగా 9వ తరగతికి బాహ్య మూల్యాంకన విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పెనుగొండ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాత రాజు, శ్రీనివాస్, నోడల్ అధికారి గోపిరెడ్డి, సబ్జెక్టు ఉపాధ్యాయులు రజిత, షబాన, వెంకటయ్య, నెహ్రూనాయక్, యాదగిరి పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధే ధ్యేయం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ ల సహకారంతో 28వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని ఆ వార్డు కౌన్సిలర్ నందిగామ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు మాధవరాయినిగూడెంలో విద్యుత్ ఇబ్బందులను తొలగించడం కోసం కరెంట్ మిడిల్ ఫోల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోదాల వెంకన్న,మేకల సైదులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్ రావు అన్నారు. తుంగతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు హెల్ప్ డెస్క్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య, తునికి సాయిలు, గుడిపాటి వీరయ్య, మల్యాల రాములు, గునగంటి యాదగిరి పాల్గొన్నారు.



# గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ ద్వేయమని స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం చిలుకూరు మండల పరిధిలోని ఆర్లెగూడెం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన భవనం ద్వారా ప్రజలకు పంచాయతీ పరిపాలన సేవలు మరింత సౌకర్యవంతంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు.

**నాలుగు గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం**

నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో కొండాపురం, మాధవగూడెం, రామచంద్రనగర్, ఆర్లెగూడెం గ్రామాల్లో నెలకొన్న లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం లభించనున్నదని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం చిలుకూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో రూ. 2.80 కోట్లతో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆయా గ్రామాలకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ సబ్‌స్టేషన్ దోహదపడుతుందని, ఈ సబ్‌స్టేషన్ ద్వారా 1,275 గృహ విద్యుత్ కనెక్షన్లు, 982 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు కలిపి మొత్తం 2257 కనెక్షన్లకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# సూర్యాపేట మీదుగానే బుల్లెట్ రైలు అలైన్‌మెంట్ ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట మీదుగానే బుల్లెట్ రైలు అలైన్‌మెంట్ ఉండాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. శంషాబాద్ నుంచి చెన్నై బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌ను సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా 53వ రోజు బిజెపి సూర్యాపేట పట్టణ నాయకులు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మొదట ప్రతిపాదించిన రెండు అలైన్‌మెంట్లు సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఉన్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వం తన స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ప్రతిపాదనలను మార్చిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం, స్వలాభం కోసమే రూట్‌ను మార్చారని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, నాయకులు కర్నాటి కిషన్, సలిగంటి వీరేందర్, పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్ పాల్గొన్నారు.

# 18 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో బోర్లు, భావుల కింద సాగవుతున్న ఖరీఫ్ వరి పైర్లను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే వ్యవసాయానికి నిరంతరంగా 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అవసరమైన యూరియా ఎరువులను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, దానికి సంబంధించిన ఆన్‌లైన్ యాప్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ముగిసిందనే భావనతో ప్రభుత్వం యూరియా యాప్ సేవలను నిలిపివేసిందని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతులు ఎకరానికి రూ.30 వేల నుండి రూ.40 వేలు పెట్టుబడి పెట్టి ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేశారని, ప్రస్తుతం పైర్లు పొట్ట దశకు చేరుకున్న సమయంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం పేరుకే 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెబుతోందని, క్షేత్రస్థాయిలో 12 గంటలు కూడా రావడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, వినోద్‌నాయక్, భావండ్ల పాండు, రామ్మూర్తి, నూకల జగదీష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మన్విత మృతి పట్ల సంతాపం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మొల్కపట్నం గ్రామానికి చెందిన కందిమళ్ళ లక్ష్మారెడ్డి కుమార్తె కందిమళ్ళ మన్విత అకాల మృతి చెందడం పట్ల మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం అనారోగ్య కారణాలతో మన్విత కన్నుమూశారనే విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హైదరాబాద్‌లోని వారి నివాసానికి చేరుకున్నారు. అక్కడ మన్విత పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డిని, వారి కుటుంబ సభ్యులను నేరుగా కలసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి,



పాలారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐపిఎస్‌ఓ జిల్లా నూతన కమిటీ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపిఎస్‌ఓ) జిల్లా నాలుగో మహాసభలో నూతన కమిటిని ఎన్నుకున్నట్లు అధ్యక్ష వర్గ సభ్యులు తొగటి మురళి, చామల అశోక్ కుమార్, సమన్వయ ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజారాం, ప్రధాన కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా బొమ్మగాని శ్రీనివాస్, అధ్యక్ష వర్గ సభ్యులుగా తొగటి మురళి, గుడిపూరి వెంకటేశ్వర రావు, చామల అశోక్ కుమార్, సదాశివ రెడ్డి, వూర రామ్మూర్తి, సమన్వయ ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ రాజారామ్, గౌరవ సలహాదారులుగా పుట్టపాక అంజయ్య, నాతి సవీందర్, ప్రధాన కార్యదర్శులుగా బూర వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రాము, ఉపాధ్యక్షులుగా అనంతుల మల్లేశ్వరి, పున్నం రమేష్, నాతి లీల, చిల్లంచర్ల ప్రభాకర్, మట్టిపెల్లి సైదులు, పోలోజు రామాచారి, బొమ్మిడి లక్ష్మినారాయణ, వేముల వెంకటేశ్వర్లు, మనోహర్ బాబు, కొత్తగట్టు మల్లయ్య, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులుగా కోట గోపి, తల్లమల్ల హస్సేన్, చిలకరాజు శ్రీను, ఎడవెల్లి శ్రీకాంత్, దీకొండ శ్రీనివాస్, దాయం ఝాన్సీ, నీలా శ్రీనివాస్, కక్కిరేణి శ్రీనివాస్, చిపెళ్ళపల్లి ధర్మయ్య, కోట రామస్వామి, బాణాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా దంతాల పద్మరేఖ, భూపాల్, దాసు, తండు వెంకన్న, కె. రాంబాబు, అలసపురి సుధాకర్, నరేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

## దాతలు ముందుకు రావడం అభినందనీయం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి మౌలిక వసతులను కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని దోసపహాడ్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో హైదరాబాద్ హయత్‌నగర్‌కు చెందిన ప్రముఖ వైద్య సంస్థ కృష్ణవేణి హాస్పటల్ యాజమాన్యం సుమారు రూ.20లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అత్యాధునిక నూతన పాఠశాల భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వలపట్ల సైదమ్మ లింగయ్య, మండల విద్యాధికారి నకిరేకంటి రవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యర్రంశెట్టి రవీందర్, ప్రధానోపాధ్యాయులు పిండిగ నర్సయ్య, మామిడి వెంకన్న పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి



**ప్రజాపక్షం/కోదాడ:** నిరుద్యోగ యువతపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న కొలువులను తక్షణమే భర్తీ చేయాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌ఎం శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. కోదాడ పట్టణ పరిధిలోని గ్రంధాలయంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు యూనిక్, ఐరేజ్ ప్రముఖ ఇన్సిట్యూట్‌కు సంబంధించిన మెటిరీయల్‌ను ఉచితంగా శ్రీకాంత్ యాదవ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించని ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పిన సంగతి విధితమే. ఈ కార్యక్రమంలో బత్తుల కిట్టు, ఉదయ్‌యాదవ్, పందిటి నవీన్, రాజేష్, ప్రసన్నకుమార్, శ్రీవాస్తవ్,నిరుద్యోగులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు అమ్మాలి

**ప్రజాపక్షం/మునగాల:** డీలర్‌షాపు యాజమానులు రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు అమ్మాలని కోదాడ వ్యవసాయ సంచాలకురాలు ప్రశాంతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను సందర్శించి స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. డీలర్లు ప్రతిరోజు కొనుగోలు, అమ్మకంకు సంబంధించిన బిల్లులను, రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, నాణ్యమైన పురుగుమందులను, ఎరువులను రైతులకు అమ్మాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, డీలర్లు ప్రసాద్, రాజే పాల్గొన్నారు.

## ప్రజావాణిలో రెండు దరఖాస్తులు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో రెండు దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపివో నాగరాజు తెలిపారు. వీటిలో ఒక దరఖాస్తు మున్సిపల్ శాఖకు, మరో దరఖాస్తు మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల సంయుక్త పరిధిలోకి సంబంధించినవిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకరావాలని, అర్హత మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**ప్రజాపక్షం/చింతలపాలెం :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపిడిఓ ఆండాలు అన్నారు. మండలంలోని ఎర్రకుంట తండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం 9వ పోషణ మాసంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ, సెక్టార్ సూపర్ వైజర్ సరిత, గ్రామ కార్యదర్శి నాగమణి, అంగన్‌వాడీ టీచర్ నగ్మా, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారం తీసుకోవాలి



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సర్పంచ్ పాలికి సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని దోరకుంట గ్రామ పంచాయితీ పరిధిలో పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని నివారించేందుకు స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు, పండ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం సులోచన, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, నాగమణి, ఆదిలక్ష్మి , అరుణ, ఆశా కార్యకర్తలు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన ఎల్2 లిస్టులో ఉన్న 113 పేర్లకు గాను గెజిటెడ్ అధికారుల తనిఖీలో 30 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి లాటరీ పద్ధతిలో వారికి లేఅవుట్ మ్యాప్ ప్రకార్ నెంబర్లను ఇచ్చి ఇండ్లను పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి సునీత సోమవారం తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీపై వస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు, హౌసింగ్ పిడి ఎండి జబ్బార్, ఎంపిఓ హరిసింగ్, పంచాయితీ కార్యదర్శి గంగరాజు, హౌసింగ్ ఏఈ సాయిసింహ, ఎస్‌హెచ్‌ఓ నాగరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కాకా సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గడ్డం వెంకటస్వామి కాకా సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ ప్రజానాయకుడు గడ్డం వెంకటస్వామి కాకా 97వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఆయన విగ్రహానికి బత్తుల లక్ష్మారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం గడ్డం వెంకటస్వామి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటం ప్రజా జీవితంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. ప్రజా సేవ పట్ల గడ్డం వెంకటస్వామికి ఉన్న నిబద్ధత, సామాజిక న్యాయం కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గడ్డం వెంకటస్వామి అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** కనీసం 12 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు, బిఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలోని 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. పంటలు చేతికొచ్చే కీలక సమయంలో అప్రకటిత విద్యుత్ కోతలు, నిరంతర అంతరాయాల వల్ల పొలాలకు సాగునీరు అందక వరి పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారామరెడ్డి, నాతాల జానకి రాంరెడ్డి, తూముల ఇంద్రసేనా రావు ఉన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అనర్హులకు కట్టబెట్టడం దారుణం

**ప్రజాపక్షం/నూతనకల్ :** పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రాజకీయ పలుకుబడితో అనర్హులకు కట్టబెట్టడం దారుణమని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ఆరోపించారు. సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన 30 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సోమవారం నిరసన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్ల కేటాయింపులో పారదర్శకత పాటించాల్సిన అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అర్హులను పక్కనబెట్టి అనర్హులను ఎంపిక చేశారని ఆరోపించారు. వ్యవసాయ భూములు, కార్లు, ఇండ్లు ఉన్న వారిని ఎంపిక



చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అనంతరం ఎంపిడిఓ సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల గ్రామ ఉప సర్పంచ్ సామ సురేందర్ రెడ్డి, నాయకులు తొట్ల లింగయ్య, బిక్కి అనిత, అంజపల్లి లక్ష్మయ్య, పోలేపాక నగేష్, బత్తుల తిరుమలేష్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పట్టణాన్ని పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధి చేయడమే తమ మున్సిపాలిటి ధ్యేయమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాదిఅన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 43వ వార్డులో రూ.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైన్, రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. వార్డుల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, కుమ్మరికుంట్ల వేణుగోపాల్ పాల్గొన్నారు.



## రైతులు సహకరించాలి

**ప్రజాపక్షం/మోతె :** భూమి రీ సర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దార్ ఎం. వెంకన్న కోరారు. సోమవారం మండలంలోని విభళాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ గుండ్లపల్లి చంద్రకళ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మాట్లాడుతూ గోపాలపురం రెవెన్యూ గ్రామానికి సంబంధించిన భూములు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఇచ్చిన ప్రతి రైతుల భూమిని రీసర్వే నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు భూమి ఇచ్చిన ప్రతి ఒక్కరు సర్వే సమయంలో ఎన్ని పనులు ఉన్నా వదులుకోవాలని రైతులను కోరారు. గోపాలపురం, శింగరేణి పల్లె, తుమ్మలపల్లి, నేరేడువాయి, కూడలి గ్రామాలకు చెందిన 89 మంది రైతులు రీసర్వేలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి పుష్ప, ఆర్ఐలు కర్ణాకర్ రెడ్డి, రమేష్, జిపిఓలు వెంకన్న, జహంగీర్, సుధాకర్, సైదులు, పల్లవి, శైలజ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ట్రస్మా పట్టణ అధ్యక్షుడిగా మూడోసారి కందుల మధుసూదన్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ విద్యోదయ గోల్డెన్ కిడ్స్ పాఠశాల ప్రాంగణంలో గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యజమానుల సంఘం ట్రస్మా ఫేజ్ 2 పట్టణ కమిటీ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. సోమవారం ట్రస్మా రాష్ట్ర కమిషన్ ఆఫీసర్ శ్రీరామ కవచం నాగరాజ్ పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. పట్టణ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా రవీంద్ర భారతి హైస్కూల్ కరస్పాండెంట్ కందుల మధుసూదన్‌రెడ్డి వరుసగా మూడోసారి ట్రస్మా మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జనరల్ సెక్రటరీగా శ్రీ వాగ్దేవి హైస్కూల్ సోమగాని శ్రీనివాస్, ట్రెజరర్‌గా శ్రీ విద్యోదయ గోల్డెన్ కిడ్స్ దోనాల రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా లిటిల్ రాకెట్ స్కూల్ గుర్రం శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీగా మిర్యాలగూడ హైస్కూల్ సోముల, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా లిటిల్ ఆర్ట్స్ స్కూల్ సిహెచ్ రాంబాబు, లేడీ రిప్రజెంటేటివ్‌గా కార్నర్ స్టోన్ స్కూల్ ప్రిన్సెస్, ఈసీ మెంబర్‌గా ఎస్ఆర్ డిజి స్కూల్ జమీల్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

## ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం పరిరక్షణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రసాయనాలు లేని ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని ఏవో రుషేంద్రమణి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ మండల పరిధిలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని సేవలు, సాగు మెళకువలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడంతో పాటు రసాయన ఎరువులు, క్రిమి సంహారక పురుగు మందుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఏఈఓ రమేష్, కృషి సఖీలు సంగీత, చల్లాన్ నాగమ్మ, పద్మ, రైతులు నాగిరెడ్డి, రవి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ప్రతిరోజు తగు పాళ్లలో పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని ఐసిడిఎస్ సిడిపివో పార్వతి అన్నారు. జాతీయ పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా కీతవారిగూడెం సెక్టార్ పరిధిలోని వెలిదండ గ్రామ రైతువేదికలో జాతీయ పౌష్టికాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అంగన్‌వాడీల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రీ స్కూల్ విద్యను కూడా అందిస్తున్నారని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలిదండ సర్పంచ్ చెనగాని సాంబయ్య, ఉప సర్పంచ్ యానాల సోమయ్య, రంగాపురం సర్పంచ్ కట్టా కళ్యాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పోటు వసంతలక్ష్మి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.





## సర్పంచ్ భర్త పెత్తనాన్ని అరికట్టాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ పాలనలో సర్పంచ్ భర్త జోక్యాన్ని అరికట్టి, ప్రజాస్వామ్యబద్ధమైన పాలన కొనసాగించేల చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నికైన సర్పంచులకు బదులుగా వారి భర్తలు అధికారిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం వల్ల పాలనకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. పంచాయతీ చట్ట నిబంధనలను కచ్చితంగా అమలు చేసి సర్పంచ్ భర్తల పెత్తనానికి అడ్డుకట్ట వేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడు బాత్క శేఖర్, డి.ఎస్.పి జిల్లా కార్యదర్శి ఏర్పుల సురేష్, సిపిఐ నాయకుడు సుర్వి నరసింహ, సిపిఎం నాయకుడు జంగయ్య, టిఆర్ఎస్ నాయకుడు ఏర్పుల రాజేష్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 3 దరఖాస్తులు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నోడల్ అధికారి జి. జలంధర్‌రెడ్డి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలు, వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. మొత్తం మూడు దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.ప్రతి సోమవారం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జలంధర్‌రెడ్డి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

## బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** భారత ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా చేపడుతున్న 'సేవా జ్యోతి కలశ్ యాత్రను పురస్కరించుకుని ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు పాశం అక్షిత్ పిలుపునిచ్చారు. సోమవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు జూపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు వినోద్ నాయక్, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ జాయింట్ కన్వీనర్ రంగ రామ గౌడ్, మహిళా అధ్యక్షురాలు భూక్య మౌనిక, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆనంద గౌడ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గాంధీ నాయక్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించాలి ఎఇకి రైతుల వినతి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో ప్రజావాణికి రైతులు ఎండిన వరి చేనుతో అధికారులకు చూపించి రైతుల వ్యవసాయానికి ఎదురవుతున్న తీవ్ర లోవోల్టేజ్ మరియు విద్యుత్ కోతల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ స్థానిక రైతులు సోమవారం ఏఈఓ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యుత్ సరఫరాలో లోవోల్టేజ్ సమస్య మితిమీరిపోవడంతో పంప్సెట్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ గంటల తరబడి కరెంట్ కోతలు విధిస్తుండటంతో, రాత్రిపూట పంటలకు నీళ్లు అందించడం కష్టంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశ, పాలు పోసుకునే అత్యంత కీలకమైన దశలో ఉండి నీరు అందక ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.వెంటనే అధికారులు స్పందించి వ్యవసాయానికి అన్ని ఫేజ్లలోనూ నాణ్యమైన విద్యుత్ను 2 విడతలుగా సక్రమంగా సరఫరా చేయాలని, కోతలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను తీర్చాలని కోరారు. సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం టెండర్ల ఖరారు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి అవసరమైన వివిధ వస్తువుల సరఫరా, పనుల నిర్వహణకు సంబంధించి సీల్ టెండర్లను సోమవారం నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు టెండర్ల ప్రక్రియ చేపట్టారు.టెండర్లలో భాగంగా వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికల ముద్రణ పనులను వలిగొండకు చెందిన ఎలగందుల లెనిన్, తడకలు, పందిళ్లు, ఆర్చ్ ఏర్పాటు పనులను సాయికిరణ్, టికెట్ పుస్తకాల ముద్రణ పనులను నల్లగొండకు చెందిన పద్మజా ప్రింటర్స్, విద్యుత్ అలంకరణలు, మైక్ సెట్ల ఏర్పాటు పనులను హైదరాబాద్కు చెందిన శివజ్యోతి సౌండ్స్ దక్కించుకున్నాయి. అలాగే రోజువారీ కూరగాయల సరఫరా పనులకు వలిగొండకు చెందిన గొలుసుల శ్రీనివాస్, పాలు, పెరుగు సరఫరాకు అర్రూరుకు చెందిన ఆవుల సాయిమల్లు, సున్నాలు, రంగులు వేసే పనులకు చందుపట్లకు చెందిన దొడ్డి కిష్టనావు, ఫ్లెక్సీలు, బ్యానర్ల ఫిట్టింగ్ పనులకు వలిగొండకు చెందిన బొమ్మగాని మహేష్ కొటేషన్లు దాఖలు చేశారు. టెండర్ల ప్రక్రియలో దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, ధర్మకర్తలు కరుణాకర్‌రెడ్డి, వెంకటేశం, జంగయ్య, రమేష్, అండాలు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య గ్రేడ్1 తెలిపారు.

## గిర్దావర్‌పై దాడి ఘటనపై ప్రభుత్వ విప్‌కు ఉద్యోగ సంఘాల వినతి



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బొమ్మలరామారం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల గిర్దావర్గా విధులు నిర్వహిస్తున్న కొండం వెంకట్ రెడ్డిపై అకారణంగా భౌతిక దాడికి పాల్పడిన ఘటనపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ నెల 1వ తేదీన విధుల్లో ఉన్న సమయంలో గిర్దావర్ కొండం వెంకట్ రెడ్డిపై రైతు బెజ్జంకి వెంకట్ రెడ్డి దాడికి పాల్పడినట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లారు. విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై ఇలాంటి దాడులు జరగడం ఆందోళనకరమని, భవిష్యత్తులో జిల్లాలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సానుకూలంగా స్పందించారు. వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి ఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులకు విధులు నిర్వహించే సమయంలో రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ విద్య బలోపేతమే లక్ష్యం

### టీఎస్‌యూటీఎఫ్ కేతేపల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/నకిరేకల్:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీఎస్‌యూటీఎఫ్ కేతేపల్లి మండల నూతన కార్యవర్గం పేర్కొంది.కేతేపల్లిలో నిర్వహించిన 13వ మండల మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె. నాగయ్య, ప్రధాన కార్యదర్శిగా పి.జయసాగర్, ఉపాధ్యక్షులుగా బి. శ్యామయ్య, పి.రేణుక,కోశాధికారిగా వి.గోపయ్య,ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా బి. కుమారి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగయ్య, ప్రధాన కార్యదర్శి జయసాగర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధన,సర్వీస్ సమస్యల పరిష్కారం,ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడతామన్నారు.కార్యక్రమంలో వీర్లపాటి శ్రీనివాసులు,నర్సిరెడ్డి,గజ్జి శంకరయ్య,రమేష్,రాజశేఖర్,గోవర్ధన్, యాదగిరి,గేర శంకరయ్య,వీరభద్రయ్య,పేర్ల రమేష్,పద్మలత,సమీనా బేగం,ఆరోగ్య మేరీ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/రామన్నపేట :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో పోటీపరీక్షల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ నేటి పోటీ తత్వ కాలంలో విద్యార్థులు ఎవరైతే ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ప్రణాళికాబద్ధంగా చదువుతారో వారే విజేతలుగా రాణిస్తారని, మంచి భవిష్యత్తును కలిగి ఉంటారన్నారు.కెరీర్ గైడెన్స్ విభాగం ఇంచార్జ్ డాక్టర్ చెనగోని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఎంతోమంది అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఈ కళాశాలలో పనిచేస్తున్నారని వారి మార్గదర్శకత్వంలో విద్యార్థులు లక్ష్యాన్ని సాధించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్.రత్న మంజుల, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.కిషన్ తో పాటు అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఎం.అనిత,జె.నరేష్ మాట్లాడుతూ ఆయా పోటీ పరీక్షల పట్ల చక్కని అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో అమర్,రాంబాబు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మండల పరిధిలోని లింగగిరిలో వేంచేసి ఉన్న శ్రీ సీతరామచంద్రస్వామి దేవాలయ ధర్మకర్తల నూతన కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చల్లమల్ల రాఘవయ్య అధ్యక్షతన ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఆలయ చైర్మన్‌గా నాగమళ్ల రమ్య వీరబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మండల అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి, మాజీ జడ్పిటిసి హఫీజా నిజాముద్దీన్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, లింగగిరి ఉప సర్పంచ్, చల్లమల్ల సతీష్ పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల తహశీల్దార్ కార్యాలయంలో భూ రికార్డులను తారుమారు చేసి అక్రమ రిజిస్ట్రేషన్‌కు పాల్పడిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. నూనెగూడెం గ్రామంలోని సర్వే నెంబర్ 237, 358లో గల భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసి, అక్రమ రిజిస్ట్రేషన్ కు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైన రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్‌రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల శారదగౌడ్, బిజెవైఎం జిల్లా ఐటి సెల్ చంద్రశేఖర్, మండల కోశాధికారి పరమేశ్వరి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు

**ప్రజాపక్షం/నూతనకల్ :** పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డికి పట్టభద్రులు మద్ధతు తెలిపాలని వైస్ ఎంపిపి జక్కి పరమేష్ గౌడ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యావంతుడైన రాకేష్ రెడ్డిని గెలిపించినట్లయితే నిరుద్యోగుల పట్ల పోరాటం చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వాలపై పోరాడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకటి లింగయ్య, మన్నెం రమేష్, మన్నెం సైదులు, ఏకస్వామి, భరత్, వెంకన్న పాల్గొన్నారు.



## అరాచకవాదులపై చర్యలకు డిమాండ్

**ప్రజాపక్షం/చింతపల్లి :** గ్రామంలోని వ్యక్తుల మధ్య కుల పంచాయితీలు సృష్టించి అరాచకాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పికె మల్లేపల్లి గ్రామస్తులు సోమవారం పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. పికె మల్లేపల్లి గ్రామంలో కొంత మంది వ్యక్తులు గ్రామంలోని ప్రజలను రెచ్చగొడుతూ, అక్రమ కేసులు పెట్టిస్తామని యువకులను బెదిరిస్తూ గ్రామంలో అశాంతిని సృష్టిస్తున్నారని ఆగ్రామవాసులు ఆరోపించారు. వారిపై విచారన చేసి శిక్షించాలని పికెమల్లేపల్లి గ్రామస్తులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదే విధంగా గ్రామంలో పని చేసిన విఓఏ మహిళ సంఘాల స్త్రీనిధి లోన్లలో అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తు, విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు ఎస్ఐకి ఫిర్యాదు చేశారు.

## చైర్మన్‌పై ప్రజావాణిలో ఫిర్యాదు



**ప్రజాపక్షం/మర్రిగూడ :** శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ దామెర సత్యమ్మ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఎంపీడీవో జిసి మున్నయ్యకు ఫిర్యాదు చేశారు.సంఘం డైరెక్టర్ల అనుమతి లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ఒక వ్యక్తి వర్కర్‌గా విధుల్లోకి వచ్చిన 18 రోజుల్లోనే పర్మినెంట్ చేస్తూ ఏకపక్షంగా తీర్మానం చేశారని,ఉద్యోగం కోసం రూ.10 లక్షలు లంచం తీసుకున్నట్లు సమాచారం ఉందని తెలిపారు.కొత్త బోరు మోటారు కొనకుండానే కొన్నట్లు, వడ్ల కొనుగోలు కేంద్రాల్లో నైట్ వాచ్‌మెన్‌ను పెట్టకుండానే పెట్టినట్లు నకిలీ బిల్లులతో సొసైటీ డబ్బులు కాజేశారని,ప్రతి వరి కొనుగోలు సీజన్‌లో రూ.లక్ష వరకు అక్రమంగా కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. వ్యక్తిగత అవసరాల కోసం సొసైటీ నుంచి రూ.2 లక్షల విలువైన ఎరువులను తీసుకెళ్లి డబ్బులు జమ చేయలేదని పేర్కొన్నారు.

## దుర్గంధం వెదజల్లుతున్న ఇంకుడు గుంత....

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతు అశోక్ ఇంటి పక్కన సామూహిక ఇంకుడు గుంతను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇంకుడు గుంతలో వర్షపు నీరు, డ్రైనేజి నీరు కలిసి నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతూ ఇబ్బంది కరంగా మారిందని భారీ వర్షం కురిసినప్పుడు ఇంకుడు గుంత పూర్తి స్థాయిలో నిండి అశోక్ ఇంట్లోకి రావడంతో ఇంట్లో బియ్యం, సామాను పూర్తి స్థాయిలో తడిసిపోయి నష్టం వాటిల్లిడంతో పాటు, దోమలు, ఈగలతో ఇంటిల్లిపాది జ్వరాల భారీన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైన అధికారులు స్పందించి దుర్గంధం వెదజల్లుతున్న సామూహిక ఇంకుడు గుంతను మూసి వేయాలని సోమవారం ప్రజా వాణి కార్యక్రమంలో ఎంపిడివోకు వినత పత్రం అందజేశారు.

# ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం నాదే..

### స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్



**ప్రజాపక్షం/నల్లగొండ :** త్వరలో జరగబోయే ఖమ్మం,వరంగల్,నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన శాసనమండలిలో నా గొంతు వినిపిస్తానని స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ అన్నారు.సోమవారం నల్లగొండ పట్టణంలోని ఎస్ బిఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మొదటి ప్రాధాన్యత ఓటు 90 వేల రెండో ప్రాధాన్యత ఓటు సాధించి బిఆర్ఎస్ ఓడిపోవడానికి తానే కారణమయ్యానని,ప్రధాన పార్టీలకు ముచ్చమటలు పట్టించానని అన్నారు. 90 పైగా ఉన్న ఎస్‌సి,ఎస్‌టి,బీసీలను కాదని కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి తెలంగాణ పిసిసి రెడ్డి కాంగ్రెస్ గా మారిందని అన్నారు. బిఆర్ఎస్ సైతం ఓసీలకే టికెట్లు కేటాయించడానికి ప్రయత్నం చేస్తుందని అదే జరిగితే ఆ రెండు పార్టీలను, బీసీలు 100 శాతం బొంద పెట్టడం ఖాయమని అన్నారు.ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు.ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కేవలం 13 వేల ఉద్యోగాలు ఇచ్చి 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతుందని, నిరుద్యోగులను నిండా ముంచిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. ఈ సమావేశంలో కె.వి గౌడ్ ప్రణీత్,నవీన్ రెడ్డి,కిరణ్,రవి,కొండల్ మహేష్, సురేష్,సంధ్య, ఇందు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు వార్తల పేరుతో బెదిరింపులు.. ఇద్దరు అరెస్ట్



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** నకిలీ విలేకరి పేరుతో వసూళ్ల దందాకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ ఘటనపై సోమవారం తిరుమలగిరి సాగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వీర శేఖర్ తో కలసి నాగార్జునసాగర్ సీఐ శ్రీను నాయక్ ప్రెస్‌మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు. మండల కేంద్రానికి చెందిన చింతమల్ల శ్రీనివాస్ తనను తాను క్రైమ్ న్యూస్ విలేకరి గా,ఇరిగి శ్రీను తనను తాను ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా పరిచయం చేసుకుంటూ మండలంలోని సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు,ప్రభుత్వ అధికారులను మీపై తప్పుడు వార్తలు రాస్తాం" అంటూ బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.అక్టోబర్ 2న తిరుమలగిరి గ్రామానికి చెందిన పగడాల సైదులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భార్య సర్పంచ్‌గా ఉందని,గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని న్యూస్ రాసి పదవి నుంచి తొలగించేలా చేస్తానని బెదిరించి చింతమల్ల శ్రీనివాస్ రెండు దఫాలుగా రూ.30 వేలు వసూలు చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇరిగి శ్రీను కూడా అతనితో కలిసి ఇదే తరహాలో బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు.ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారించగా వారిద్దరూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తేలిందని సీఐ తెలిపారు.ఇద్దరిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని,సోమవారం ఉదయం అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 2 మొబైల్ ఫోన్లు, రూ.5 వేలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు.చెప్పుకుంటూ, ఇద్దరూ కలిసి మండలంలోని ప్రభుత్వ అధికారులు, సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులను తప్పుడు వార్తలు రాస్తామంటూ బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు.

# డివిజన్ స్థాయి ప్రజావాణికి 20 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి అర్జీదారుల నుండి మొత్తం 20 ఫిర్యాదులు వచ్చినట్లు ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి తెలిపారు. వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు నేరుగా వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వచ్చిన అర్జీలలో మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయానికి సంబంధించి 3 వినతులు వచ్చాయన్నారు. అలాగే నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు 1, నిడమానూరు విద్యుత్ ఏడీఈకి 1 దరఖాస్తు నమోదైనట్లు వివరించారు.రెవెన్యూ విభాగానికి సంబంధించి మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి 5, అడవిదేవులపల్లి తహసీల్దార్‌కు 1, తిరుమలగిరి సాగర్ తహసీల్దార్‌కు 1, దామరచర్ల తహసీల్దార్‌కు 1, నిడమానూరు తహసీల్దార్‌కు 1, అనుముల తహసీల్దార్‌కు 1, మాడ్గులపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 2 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. వ్యవసాయ విభాగానికి సంబంధించి మిర్యాలగూడ, దామరచర్ల మండల వ్యవసాయ అధికారులకు ఒక్కొక్క దరఖాస్తు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.జగదీశ్వర్‌రెడ్డి, గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడీ గార్లపాటి జ్యోతిలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎండి.అహ్మదుల్లా, ఆదినారాయణ, బిక్షం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పీ సిఇఒల నూతన అసోసియేషన్ సభ్యులు పంచాయతీరాజ్ కమిషనర్‌తో భేటీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిల్లా పరిషత్ సీఈవోలు,డిప్యూటీ సీఈవోల అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆమె చాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అడిషనల్ కమిషనర్ రవీందర్‌ను కూడా కలిసి అభినందనలు తెలిపినట్లు స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్,జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని జిల్లా పరిషత్‌లలో సీఈవో,డిప్యూటీ సీఈవోల సమస్యలు,పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్‌తో చర్చించినట్లు సమాచారం. నూతన అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల సీఈవోల సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తుందని ప్రేమ్ కరణ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ భేటీలో రాష్ట్ర అసోసియేషన్ నూతన ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## పాత కక్షలతో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురికి గాయాలు



**ప్రజాపక్షం/త్రిపురారం :** త్రిపురారం మండలంలో గల కూన్య తండాకు చెందిన రెండు కుటుంబాల మధ్య పాత గొడవలు తారస్తాయి కి చేరి ఆరుగురు వ్యక్తులు గాయలపాలయ్యారు. వివరల్లోకి వెళితే కూన్య తాండకు చెందిన రెండు కుటుంబాలు ధనవత్ వెంకట్రాం ధనావత్ కృష్ణ కుటుంబాలకు గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి.దీనిలో భాగంగా ధనవత్ కృష్ణ కుటుంబసభ్యులు ఐన ధనవత్ దశ్రు ధనవత్ శివాజీ ధనవత్ బాబులు ధనావత్ వెంకట్ రామ్ కుటుంబ సభ్యులపై ఒక్కసారిగా దాడికి తెగబడి దాడి చేయగా వెంకట్రామ్ కుటుంబ సభ్యులు ధనావత్ గమ్మ ధనావత్ చింటూ ధనావత్ శివ ధనావత్ బాల తీవ్ర గాయాల పాలయి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఇట్టి విషయంపై ఇరు వర్గాలు త్రిపురారం పోలీస్ స్టేషన్ లో పిటిషన్ సమర్పించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.కాగా పాత పక్షుల నేపథ్యంలో కూన్య తండాలోని ఇరువురు కుటుంబాలు కొట్టుకోవడం వల్ల హాలియా సీఐ రాఘవరావు ఆరా తీశారు.దీంతో గ్రామంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలీసుల పహారానిర్వహించినట్లు సమాచారం.

## ప్రజా సమస్యలపరిష్కరించాలి



**ప్రజాపక్షం/నాంపల్లి :** మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చిన్నోజు వెంకటాచారి సోమవారం నాంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ శర్మకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ వ్యవసాయ రైతులకు విద్యుత్ కోతలు విధించడం సరికాదని నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. బంగారుగడ్డ నుంచి కొండమల్లేపల్లి వరకు డాంబర్ రోడ్డు పనులను సత్వరమే పూర్తి చేయాలని, సాగునీరు లేక మునుగోడు ప్రాంతం అస్తవ్యస్తంగా మారుతోందని, తక్షణమే లక్ష్మణపురం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం అందడం లేదని,డాక్టర్లు,స్టాఫ్ నర్సుల కొరత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గిరిస్వామి,గుడ్డేటి రామచంద్రం, పల్లెటి దశరథ పాల్గొన్నారు.



## ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పి కె. నరసింహ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో ఆయన బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించి బాధితులకో భరోసా కల్పించాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## భూములను కాపాడాలి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** రాచకొండ భూములను అక్రమ ఆక్రమణలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి కాపాడాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించి భూముల అక్రమ మార్పిడి, వెంచర్లపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొండ ప్రాంతం పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సాగు చేసుకుంటున్న గిరిజన, హరిజన, బంటు ,బోయ రైతులకు పట్టా పుస్తకాలు అందజేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సర్పంచుల హక్కులపై మాట్లాడే నైతిక హక్కు సుర్వి యాదయ్యకు లేదు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** సొంత గ్రామంలో మహిళా సర్పంచ్ పై వేధింపులు ఆపలేని యాదయ్య గౌడ్ సర్పంచుల హక్కులపై మాట్లాడి నైతిక హక్కు ఎక్కడిదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ విమర్శించారు. సర్పంచ్ హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిగా చెప్పుకునే యాదయ్య గౌడ్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా తన సొంత గ్రామమైన అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన మహిళా సర్పంచ్ సర్వే సౌజన్య ఎదుర్కొంటున్న రాజకీయ వేధింపులపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.

## సర్పంచ్‌గా గెలిపించింది నేనే

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలో ని అల్లం దేవి చెరువు గ్రామ సర్పంచ్ సురవి సౌజన్యను గెలిపించేందుకు కీలకంగా పనిచేశానని తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ తెలిపారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నట్లు ఆరోపించారు. బిజెపి జిల్లా నాయకుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ తనపై చేసిన విమర్శలను గ్రామంలో జరిగిన సంఘటనను సంబంధిత వాస్తవాలను తెలుసుకొని మాట్లాడితే బాగుంటదని హితవు పలికారు. గ్రామంలో జరిగిన వాస్తవాలను విచారణ చేసి రాజకీయ ఆరోపణలకు తావు లేకుండా నిజానిజాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు.

## శోభనాద్రిపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఏటెల్లి పరమేష్



**ప్రజాపక్షం/రామన్నపేట :** కాంగ్రెస్ పార్టీకి గ్రామ కమిటీలు, కార్యకర్తలే అసలైన పునాదులు అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో నూతన గ్రామశాఖల ఎన్నికల ప్రక్రియ జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామశాఖ అధ్యక్ష,కార్యవర్గ ఎన్నికలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారితోపాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు పూస బాలకిషన్,శంబాల వెంకన్న,ఎండీ అక్రమ్,గుత్తా నర్సిరెడ్డి తదితరులు ఈ సమావేశంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు. నూతన కార్యవర్గ ఎన్నిక గ్రామస్తులు,పార్టీ శ్రేణుల సర్వసమ్మతితో శోభనాద్రిపురం గ్రామానికి నూతన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఏటెల్లి పరమేష్,ఉపాధ్యక్షులు దేశోజు బిక్షమాచారి,తాడూరి సైదులు, ప్రధాన కార్యదర్శి ముక్కామల సతీష్,కార్యదర్శులు బొడిగె కిరణ్ కుమార్,నల్లబోలు లింగయ్య, కోశాధికారి జక్కల మహేష్‌లు ఎన్నికయ్యారు.

## డాక్టర్ రాచమల్ల శ్రీనుకు 'ఇన్నోవేటివ్ లైబ్రేరియన్ అవార్డు

**ప్రజాపక్షం/రామన్నపేట :** విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఉద్యోగార్థులు,పోటీ పరీక్షల అభ్యర్థులకు డిజిటల్ సమాచారాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట లైబ్రేరియన్ డాక్టర్ రాచమల్ల శ్రీనుకు 'ఇన్నోవేటివ్ లైబ్రేరియన్ అవార్డు2026' దక్కింది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్లయర్స్ చారిటబుల్ ట్రస్ట్, ఏసీటీ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం ఈ అవార్డును ప్రదానం చేశారు. 2020లో ప్రారంభించిన knowledgehu bknmgdc.blogspot.com ద్వారా విద్య, ఉపాధి,వినోదానికి సంబంధించిన సమాచారాన్ని ఒకే వేదికపై అందిస్తున్నారు. నేషనల్ డిజిటల్ లైబ్రరీ,స్వయం ప్రభ,ఈపీజీ పాఠశాల, విద్యామిత్ర,టీఎస్ఏటీ, స్వయం,సాథీ తదితర విద్యా వేదికలతో పాటు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్,ఆన్లైన్ కోర్సులు,ఉద్యోగ నోటిఫికేషన్లు, వివిధ పత్రికల లింకులను అందుబాటులో ఉం చారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆడియో, వీడియో పాఠాలతో పాటు అంతర్జాతీయ రేడియో, టీవీ,వార్తాపత్రికల సమాచారాన్ని సైతం బ్లాగ్లో పొందుపరిచారు. డిజిటల్ సమాచారాన్ని అందరికీ చేరువ చేస్తున్న శ్రీనుకు ఈ అవార్డు లభించడం పట్ల కళాశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

## గీతన్నల పెన్షన్ రూ.4000 ఇవ్వాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇస్తున్న కల్లుగీత వృత్తి పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్న అర్హులైన గీత కార్మికులందరికీ ఎలాంటి నిబంధనలు షరతులు లేకుండా గీతన్నల పెన్షన్ మంజూరు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమం రాగీరూ కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొని బోలగాని జయ రాములు మాట్లాడుతూ రాష్ట్రంలోనే చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లు గీత వృత్తి అని ఇట్టి వృత్తిని గత్యంతరం లేని పరిస్థితులలో తమ కుటుంబాల పోషణ కోసం గీత కార్మికులు తప్పని సరి పరిస్థితులలో వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో కలు గీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు మాటూరు బాలరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కోల వెంకటేష్, అంతటి అశోక్, కొండ అశోక్, బీసు చందర్, సంఘం జిల్లా నాయకులు రాంపల్లి సోములు, పాండాల మైసయ్య, గడ్డం దశరథ, పంజాల నరసయ్య, సీస కృష్ణ పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలములోని గిరిబోయినగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ నిధుల వినియోగం, అభివృద్ధి పనుల్లో భారీ అవకతవకలు జరిగాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్ల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అక్టోబర్ 2న నిర్వహించిన గ్రామసభకు ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరైనప్పటికీ సర్పంచ్, ఉప సర్పంచ్ గైర్హాజరయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని గ్రామస్తులు ఆరోపించారు. పనులకు హాజరుకాని వారి పేర్లతో మస్టర్లు వేయడం, పనులు చేయకుండానే తప్పుడు బిల్లులు సృష్టించి చెల్లింపులు తీసుకున్నారని, రికార్డులను పరిశీలిస్తే వాస్తవాలు బయట పడతాయని తెలిపారు.

2019/2024 మధ్య కాలంలో గ్రామ పంచాయతీకి వచ్చిన నిధుల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరారు. ప్రైవేట్ వ్యక్తుల భూముల్లో ప్రభుత్వ నిధులతో రోడ్లు నిర్మించారని, దీనిపై రెవెన్యూ రికార్డుల ఆధారంగా విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసిన నిధులను రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొంతం వెంకటరెడ్డి, గిరబోయిన మల్కయ్య, కొత్తపేట విట్టల్, కొత్తపేట అంజయ్య, కొత్తపెల్లి నరసయ్య, కొత్తపేట చంద్రయ్య, కొత్తపేట స్వామి, గిరిబోయిన గోపి, బోళ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేది గురువులే

**ప్రజాపక్షం/నకిరేకల్:** తల్లిదండ్రులు జన్మనిస్తే.. అక్షరాలు నేర్పి జ్ఞానాన్ని అందించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేది గురువులేనని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,ప్రముఖ న్యాయవాది,తెలంగాణ ఉద్యమకారుడు పూజర్ల శంభయ్య అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా నాణ్యత పెంపునకు అధ్యాపకులు కృషి చేయాలని,మారుమూల ప్రాంతాల్లో అరకొర వసతులున్నా నిబద్ధతతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫసర్ బెల్లి యాదయ్య అధ్యక్షత వహించగా,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. శ్రీనివాసాచారి అనుసంధానకర్తగా వ్యవహరించారు.వైస్ ప్రిన్సిపాల్ నాగు అధ్యాపకులు కె.ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు సాయి గణేష్ ఎంపిక

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సాయి గణేష్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రంజిత మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన అండర్ 14 పాఠశాలల క్రీడా పోటీలలో జిల్లా స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి సాయి గణేష్ ఈ ఘనత సాధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుశీల, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిగూడెం సర్పంచ్‌కి సన్మానం



**ప్రజాపక్షం/డిండి;** పంచాయతీ రాజ్ ఛాంబర్ నల్గొండ జిల్లా సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇటీవల ఎన్నికైన శాంతిగూడెం సర్పంచ్ చింతలపూడి భాస్కర్‌రెడ్డిని సోమవారం గ్రామస్తులు సన్మాన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా ఇందిరా భాస్కర్‌రెడ్డి ఎన్నికై పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు గుర్తుచేశారు. తిరిగి రెండో పర్యాయం సైతం సర్పంచ్‌గా భాస్కర్‌రెడ్డిని గెలుపించుకున్నామని ఆయనకున్న దీక్ష, పట్టుదల ప్రజా సమస్యల పట్ల స్పందించే స్వభావం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పాటు నల్గొండ జిల్లా సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమతులైన భాస్కర్‌రెడ్డి తమ గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక కావడం తమకెంతో గర్వకారణం అని అన్నారు.

## కలెక్టర్‌కు వినతిపత్రం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రభుత్వం తమ బ్యాండ్ వాయిద్య కళాకారులను గుర్తించి,నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే ప్రజావాణిలో కలెక్టర్ అనురాగ్ జయంతికి వాయిద్య కళాకారుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు దన్నిరామ్ యాదగిరి ఆద్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాండ్ కళాకారులకు ప్రాధాన్యత ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, సాంస్కృతిక శాఖ గుర్తింపు కార్డుల తో పాటు,హెల్త్ కార్డులను జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మరాజు సాయిబాబా, ముదిగొండ రాజశేఖర్, కొత్తపల్లి ప్రకాష్, జూపల్లి శ్రీనివాస్, మొగిలి మహేందర్, పాండురాజు పాల్గొన్నారు.

## నేడు ఉపముఖ్యమంత్రి, మంత్రి రాక

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని పులిచింతల పవర్ ప్రాజెక్ట్ సందర్శనలో భాగంగా మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు మంత్రుల బృందం నేడు మండలానికి రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేయనున్నట్లు పేర్కొన్నారు.

## బోర్డులు నాటాలి



**ప్రజాపక్షం/భువనగిరి :** 804 సర్వే నెంబర్ బహార్పేట దళితుల శ్మశాన వాటిక లో బోర్డులు నాటాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సోమవారం భువనగిరి తాహసిల్దారు జగన్ మోహన్ ప్రసాద్‌కు సిపిఎం భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బహార్పేట 26 వవార్డులో సర్వేనెంబర్ 804 దళితుల స్మశాన వాటిక కబ్జాకు గురి అవుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ గతంలో తాహసిల్దార్, కలెక్టర్ కు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు దండు గిరి, దండు అమరేందర్, శేఖర్ పాల్గొన్నారు.

## ఎస్‌సి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశ్విన్ కుమార్



**ప్రజాపక్షం/నకిరేకల్ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్‌సి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నకిరేకల్ పట్టణానికి చెందిన వంటేపాక అశ్విన్ కుమార్ నియమితులయ్యారు.ఎమ్మెల్యే వేముల వీరేశం,జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత సహకారంతో ఈ మేరకు డీసీసీ ఎస్సీ విభాగం ఛైర్మన్ బోడ స్వామి ఉత్తర్వులు జారీ చేశారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అశ్విన్ కుమార్‌ను ఆయన కోరారు.అనంతరం సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని అశ్విన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవగా ఎమ్మెల్యే ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యమని ఐసిడిఎస్ సిడిపిఓ రేఖల స్వరాజ్యం అన్నారు. పోషక మాసంలో భాగంగా సోమవారం తుర్కపల్లి మండలంలోని తిరుమలాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధోనికన రేణుక వెంకటేష్ యాదవ్, సూపర్వైజర్ జ్యో , అంగన్వాడి టీచర్లు ఆరే అనిత, తునికి సునీత, ఆయాలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పరంగా ఆదుకోవడానికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/మునుగోడు :** మండలంలోని ఎల్లగలగూడెం గ్రామానికి చెందిన తీర్పారి సత్యనారాయణ ఆదివారం పాముకాటుతో మృతి చెందగా, సోమవారం ఆగ్రామంలో జరిగిన అంతిమయాత్రలో మునుగోడు ఎమ్మెల్సీ సత్యం పాల్గొని నివాళులర్పించారు.సత్యం మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వ్యవసాయ పనులకు వెళ్లిన సమయంలో పాము కాటేయడంతో సత్యనారాయణ మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ కార్యక్రమంలో గురిజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు,సురిగి చలపతి,ఈదులకంటి కైలాస్,తీర్పారి కృష్ణయ్య,కట్కూరు వెంకన్న,రామచంద్రం, నర్సింహ, ధామ్ వెంకన్న పాల్గొని నివాళులర్పించారు.

## రామన్నపేటలో ప్రజావాణి



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ఆదివారం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎ.రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన 23 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజల నుండి మొత్తం 6 దరఖాస్తులు/ ఫిర్యాదులు స్వీకరించారు. తహశీల్దార్ (సి లాల్ బహదూర్)2 ఫిర్యాదులు, ఇరిగేషన్ (సుచరిత,ఏఈఈ ) 1 ఫిర్యాదు, పంచాయతీ రాజ్ (ఎండీ. రఫీ,ఎంపీవో) 2 ఫిర్యాదులు,ఆర్ డబ్ల్యు ఎస్ (ఆశిష్ రాఘవ,ఏఈఈ )1 ఫిర్యాదు,పిఆర్ (సందీప్ రెడ్డి,ఏ ఈఈ )1 ఫిర్యాదులు రాగా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎంపీడీఓ ఆదేశించారు.ఇదిలా ఉండగా,గత నెల 28.09.2026న జరిగిన ప్రజావాణికి ముగ్గురు అధికారులు హాజరుకాకపోవడంపై ఎంపీడీఓ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. అడిషనల్ ఏఈ (పి ఆర్ )సందీప్ రెడ్డి వలిగొండ ఎంపీపీ మీటింగ్‌కు, ఎస్ హెచ్ ఓ జి.సతీష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె.జ్యోత్స్న జిల్లా మీటింగ్ కు హాజరైనట్లు లేఖలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సి.లాల్ బహదూర్, ఎంపీవో ఎండీ.రఫీ,ఎంఏఓ అజాజ్ అహ్మద్ ఖాన్,ఎంఈఓ సురేందర్ రెడ్డి,మెడికల్ ఆఫీసర్ బేబీ శాలిని పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా అంగన్ కా మిలన్



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘ ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్‌అంగన్ కా మిలన్' కార్యక్రమాన్ని బొమ్మలరామారం మండల బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు భూక్య మౌనిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయమ్మలు గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న సేవలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. చిన్నారుల సంరక్షణ, ప్రీ స్కూల్ విద్య, తల్లులుపిల్లల ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాల్లో వారు చేస్తున్న సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి తావులేకుండా విధులు నిర్వహించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా,నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి పోలీస్ అధికారులు,ఎస్‌హెచ్‌ఓలు,ఇతర అధికారులు సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి,నేర నియంత్రణ, రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలు,చెక్‌పోస్టులు,ఎన్‌ఫోర్స్‌మెంట్,ర్యాలీలు,ప్రజా భద్రత, విలేజ్ పోలీసింగ్, సిబ్బంది సంక్షేమం తదితర అంశాలపై సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు.పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఎవరూ వ్యవహరించరాదని స్పష్టం చేశారు.జిల్లాలో పగలు,రాత్రి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక కార్యక్రమాలు,నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులనుఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని పోలీస్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సోమవారం జరుగు ప్రజావాణికి జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి అధికారి తమ లాగిన్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 86 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్‌రాజ్, జిల్లా పరిషత్ సిఇఓ శిరీష, డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్ఓ వెంకటరమణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తటూరు గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులుగా లింగయ్య యాదవ్



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం ఉత్త టూరు గ్రామంలో సోమవారం సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కోళ్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష ఎన్నికల్లో దాసరి లింగయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన దాసరి లింగయ్య యాదవ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యక్షులుగా చెరుకు వసంత,ప్రధాన కార్యదర్శి కోళ్ల గణేష్, కోశాధికారి పోగుల గోపాల్,సహాయ కార్యదర్శి గర్ష అశోక్,సహాయ కోశాధికారి ఉప్పునూతల మల్లేష్, సాంస్కృతిక కార్యదర్శి భైరబోయిన రాఘవేంద్రలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ మెంబర్ కర్నాటి లింగస్వామి,సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి,శంబాల వెంకన్న పాల్గొన్నారు.

## అలుగును పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/రామన్నపేట :** గ్రీవెన్స్ డేలో వెంకటరామయ్య చెరువు అలుగును పునరుద్ధరించాలని చుట్టుపక్కల రైతులతో కలిసి ఎంపీడీవో రాములు కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కందుల హనుమంతు మాట్లాడుతూ అలుగు పూర్తిగ ధ్వంసం కావడంతో చెరువులో నీరు వృధాగా పోవడంతో చెరువు నీటి మట్టం తగ్గుతుందని,తద్వారా చెరువు శిఖం అక్రమ కబ్జాలకు గురవుతుందని, తక్షణమే అలుగును పునరుద్ధరించి అక్రమ కబ్జాలకు గురికాకుండా కాపాడాలని,చెరువు చుట్టూ హద్దురాళ్ళను నాటి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎజాస్ భాయ్,యాటా యిస్తారి,బచ్చా రాములు,కందుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

